

పి4 కార్యక్రమం అమలుపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు

పి-4 కేవలం ఆర్థిక అంశాలే కాకుండా బంగారు కుటుంబాలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఓ ఆనంద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో పి4 కార్యక్రమం అమలులోపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగాలు కనీసం 500 మందిని మరియు పెద్ద శాఖలు అయినటువంటి డి ఆర్ డి ఎ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యుఎస్, వైద్య ఆరోగ్యశాఖ, రోడ్లు భవనాల శాఖ, ఏపీ ఎస్పీడీసీఎల్, పరిశ్రమల శాఖ, జిల్లా విద్యాశాఖ తదితర శాఖల వారి వారి పరిధిలో కనీసం రెండువేల పైబడిన మార్గదర్శులను, 4,5 రోజుల లోపల గుర్తించాలని ఆయన ఆదేశించారు. జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

కరేడు ఓ వ్యవసాయ 'క్షేత్రం'..!

కరేడు ఇది ఓ అద్భుతమైన గ్రామీణ ప్రాంతం... పచ్చని పొలాలు..పాడి పంటలతో సిరులూరించే ఓ వ్యవసాయ క్షేత్రం.. ఒక్కో ప్రాంతం ఒక్కో పంటకు ప్రసిద్ధి..ఇక్కడ భూమి బంగారు గని...వేరుశనగ, బొప్పాయి, పసుపు, సవక, అరటి, మామిడి, చేమ గడ్డలు, ముంతమామిడి, సపోట, పంటలు పండుతూ పచ్చని పొలాలతో కళకళలాడు తుంటే... సముద్ర తీరం వెంబడి మత్స్య సంపదలోనూ ప్రత్యేకత సంతరించుకుంటుంది..పాడికి తక్కువేమి కాదు.. కేవలం సిరులుపండే భూమే కాదు.. కరేడు గ్రామానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది. ఒక్కగ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 15 వేల మంది జనం కలిగిన ప్రాంతం కూడా ఇదే.. ఇంతటి అద్భుత ప్రాంతంపై కార్పొరేట్ కన్నుపడింది. అందుకే ప్రతి గొంతూ గర్జిస్తోంది..మా భూములు ఇవ్వం...మా ప్రాంతం వీడం అంటోంది..

- ❍పాడిపంటలకు నెలవు..సముద్ర తీరం
- ❍అక్కడ భూమి ఓ అద్భుతం..రైతు ఇంట సిరులు
- ❍కరేడుపై కార్పొరేటు కన్ను పడింది..!
- ❍ప్రతి ఒక్క గొంతూ అందుకే గర్జిస్తోంది

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం, జాతీయ రహదారికి కేవలం ఐదు కిలో మీటర్ల దూరంలో పచ్చని పొలాలతో కళకళలాడే కరేడు గ్రామంపై కార్పొరేట్ కన్ను పడింది.. రామాయపట్నం పోర్టు వస్తే తమ ప్రాంతం అభివృద్ధి అవుతుంది.. తమ పిల్లకు ఉద్యోగాలు, ఉపాధి దక్కుతాయని అందరూ భావించారు. రామాయపట్నం పోర్టు వేగంగా అభివృద్ధి చెందుతుండగా, అదే స్థానంలో పరిశ్రమలు వస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వ స్థలాలు, బీడు భూములు ఎక్కడున్నాయో గుర్తించి పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉంది. పోర్టుకు దగ్గరుగా, జాతీయ రహదారి పక్కనే భూములు కావాలనే ఉద్దేశంతో ఇండో సోల్ కంపెనీ భూముల వేట సాగించింది. ప్రభుత్వం ఏపిఐఐసి ద్వార భూములు కారు చౌకగా తీసుకొని, ఇండోసోల్ పరిశ్రమకు ఇవ్వనుంది. ఇందులో భాగంగానే భూసేకరణ నోటీసులు జారీ చేశారు. గిరిజన, దళితవాడలతోపాటు సుమారు 8,400 ఎకరాలు తీసుకోడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఇందులో పట్టా భూమి 7,023 ఎకరాలుండగా,, 1190 ఎకరాలు ప్రభుత్వ భూమి కావడం విశేషం.

కరేడులోని పచ్చని పంట పొలాలు

ఎక్కడైనా ప్రభుత్వ భూమి, బీడు భూమి 80 శాతం ఉంటే, పదో, ఇరవై శాతం పట్టా భూములుంటే సాధారణంగా తీసుకుంటారు. 70 శాతం ప్రయివేటు పట్టా భూములున్న చోట ప్రభుత్వ చర్యలను స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. కరేడు ప్రజలు జాతీయ రహదారిపైకి వచ్చి తమ నిరసన తెలిపే వరకు బయట ప్రపంచానికి తెలియలేదు. కరేడు కన్నీళ్లు. అటు తరువాత ప్రజాభిప్రాయ సేకరణ రోజు గ్రామంతా ముక్తకంఠంతో గర్జించింది. " మా ప్రాణాలు పోయినా...మా భూములు మీకు ఇవ్వం." అంటూ తెగేసి చెప్పింది. అప్పటి వరకు అధికారులకు, కార్పొరేట్ కంపెనీలకు తెలియలేదు ప్రజల్లోని ఆగ్రహ జ్వాలలు.

కరేడు ఓ వ్యవసాయ 'క్షేత్రం'..!

. కరేడు గ్రామం రాష్ట్రంలోనే విశిష్టమైంది. ఇక్కడకు వెళ్లి చూస్తే తప్ప అక్కడ రైతులు, ప్రజల ఆవేదన ఎవరికీ తెలీదు. అందమైన గ్రామం, కొద్దిగా ముందుకెళితే బంగాళ ఖాతం.. మత్స్యకారుల ప్రాంతాలు.. సముద్రాన్ని ఆనుకొని వ్యవసాయం, తుప్పర్లు సేద్యంతో ఆ ప్రాంతం ఓ కేరళ...ఓ కోనసీమ.. ఓ ఊటి.. అన్ని కలిపితే కరేడు గ్రామం. ఎటూ చూసిన పచ్చని పొలాలే. అక్కడ పండని పంట ఉండదంటే అతిశయోక్తి కాదు. ఒక్క ఎకరా భూమి ఖాళీగా కనిపించదు. సన్న,చిన్న కారు రైతులు, గిరిజనులు, దళితులు అంతా కొద్దిపాటి భూమినైనా సాగు చేసుకుంటున్నారు. పాడి పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందింది. ఇక్కడ చదువు కున్న పిల్లలు తమ ఉద్యోగాల కోసం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. తమ ఊరు, తమ తల్లిదండ్రులు, తమ భూమి ఇదే వారికి ఆస్తి. అందుకే ఇక్కడ రైతులకు, ప్రజలకు కరేడు భూమిపై అంత మమకారం. ఇంత అందమైన, అద్భుతమైన భూమిని వదులుకోడానికి ఎవరూ సిద్ధపడడంలేదు. గత వైసిపి ప్రభుత్వంలో దీనికి భీజం పడగా, ప్రసుత్త టిడిపి ప్రభుత్వం దీనిని కొనసాగిస్తుంది. ఇక్కడ రైతులు,ప్రజలు రాజకీయాలను పక్కన పెట్టి ఒకే నినాదంతో ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వాలు ప్రజల పక్షమా.. కార్పొరేట్ పక్షమా అంటూ నిలదీస్తున్నారు..

మా ఎంఎల్ఎ కనిపించడం లేదు..

లక్ష్మణ్, కరేడు యువకుడు

మాది పెద్ద గ్రామం సార్.. 15 వేల మంది ఉంటారు...10 వేల ఓట్లు ఉన్నాయి. గత ఎన్నికల్లో టిడిపి గెలుపునకు మా గ్రామం కీలకంగా పనిచేసింది. ఈ రోజు మేం కష్టాల్లో ఉన్నాం. మా భూములు, పంట, పాడి అంతా నాశనం అవుతుందనే భయం అందరి లోనూ ఉంది. రాష్ట్ర నలు మూలల నుంచి వివిధ రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు, ఎందరో మాకు తోడుగా వస్తున్నారు. మాట్లాడుతున్నారు. మేం ఉన్నాం అంటూ ధైర్యం చెబుతున్నారు. మేం ఓట్లేసి గెలిపించిన మా ఎంఎల్ఎ ఇంటూరు నాగేశ్వరరావు మాత్రం కనిపించడం లేదు సార్. ఇది చాలా తప్పు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధి తోడు ఉండాలి కదా అయ్యా .మా ప్రాణం పోయినా మా భూములు ఇవ్వం. ఎవరొస్తారో చూస్తాం.

ఇండోసోల్‌కు భూములు ఇవ్వబోమని ధర్నా

కరేడు గ్రామ సభ తీర్మానాన్ని అమలు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి-కందుకూరు

కరేడు గ్రామసభ ఏకగ్రీవ తీర్మానాన్ని గౌరవించి ఇండో సోల్ కంపెనీకి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద రైతు, వ్యవసాయ కార్మిక, రైతు కూలి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. సబ్ కలెక్టర్ శ్రీపూజకు వినతిపత్రం అందజేశారు. "ఇండోసోల్ మాకొద్దు- పంట పొలాలే మాకు ముద్దు" అంటూ నినాదాలు చేశారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. ఏపీ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పచ్చని పంట పొలాలు, సముద్ర తీరం, సంవత్సరంలో మూడు పంటలు పండే భూములను మేము సెంటు కూడా ఇవ్వం, అవసరమైతే మా ప్రాణాలైనా ఇస్తాం కానీ భూములను వదిలే ప్రసక్తే లేదని గ్రామ సభలో తీర్మానం చేశారన్నారు. జాతీయ రహదారిని దిగ్బంధనం చేశారు. ఇండోసోల్ కంపెనీ వారే వెనకకుపోవాలని, ఇండోసోల్ కంపెనీ వారే కరేడును వదిలి వెనక్కి పోవాలని రైతులు, వ్యవసాయ కూలీలు, మత్స్యకారులు, గిరిజనులు అంటున్నా రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. 85శాతం ప్రజలు భూములు ఇవ్వమని, ఇండోసోల్ వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలంతా వ్యతిరేకిస్తుంటే ప్రభుత్వ రాజ్యాంగబద్ధంగా మెజారిటీని పరిగణలోకి తీసుకొని కరేడును వదిలి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ మాట్లాడుతూ కరేడు ప్రజలకు మద్దతుగా వామపక్షాలుగా సిపిఐ ముందుండి పోరాడుతామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రికి కూడా ఈ పోరాటాన్ని ప్రజా వ్యతిరేకతను తెలిపామని పేర్కొన్నారు.సిఐటియు జిల్లా నాయకులు ఎస్‌ఎ గౌస్ బాషా మాట్లాడుతూ కరేడులోని మొత్తం ప్రజలు వ్యతిరేకిస్తుంటే ఏకపక్షంగా ప్రభుత్వం ఇండోసోల్ పక్షం ఉండటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ధర్నాలో సిఐటియు, ఐద్వా, ఐఎఫ్‌టియు, ఏఐటియుసి, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు కూలి సంఘం నాయకులు పాల్గొని మాట్లాడారు. సబ్ కలెక్టర్ శ్రీపూజ మాట్లాడుతూ కరేడు గ్రామసభలో ప్రజలు తెలిపిన అభిప్రాయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు.ప్రభుత్వం చర్చించిన తర్వాత ఆ విషయాలను ప్రజలకు తెలుపుతామని, ప్రజా సంఘాల నాయకులకు మీటింగ్ వేసి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య, నాయకులు ఎస్.కె హుస్సేన్, ఆనందమోహన్, మురళి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరు శ్రీను, కత్తి సుజాత, పొట్లూరి రవి, సిఐటియు ఉలవపాడు మండల నాయకులు వీసం విజయ్, ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ మోహన్, రైతు కూలి సంఘం నెల్లూరు జిల్లా నాయకులు కె.నాంచార్లు, చలంచర్ల వెంకటేశ్వర్లు, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎల్ రాజశేఖర్, సామాజికవేత్త పాలేటి కోటేశ్వరరావు, కరేడు గ్రామ గిరిజనులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భూసేకరణ నిలిపివేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఉలవపాడు మండలం, కరేడులో అభివృద్ధి పేరుతో ఇండోసోల్ పరిశ్రమ స్థాపన కోసం వేలాది ఎకరాల భూ సేకరణ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని, గ్రామస్తులపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని రైతు, వ్యవసాయ, కార్మిక, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం రైతు, వ్యవసాయ, కార్మిక, ప్రజా సంఘాలుకలెక్టర్‌ను కలిసి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడారు. ఉలవపాడు మండల పరిధిలోని కరేడు గ్రామ వేలాది ఎకరాల భూమిని (సుమారు 8 వేల 500 ఎకరాలు) రాష్ట్ర ప్రభుత్వం ఇండో సోల్‌కంపెనీకి కట్టబెట్టేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ప్రభుత్వ వర్గాన్ని ఆ గ్రామస్తులు వామపక్షపార్టీలు, ప్రతిపక్ష పార్టీలు,ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. పచ్చని పొలాలతో, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఈ పాలకులు ధ్వంసం చేసేందుకు పూనుకోవడం దారుణమన్నారు. ఇంకా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సిఎస్ సాగర్, సిపిఐ సీనియర్ నాయకులు రామరాజు అన్నారు. ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.పుల్లయ్య మాట్లాడారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంగపట్నం రమణయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, ఎఫ్‌ఎఫ్‌ఎ రాష్ట్ర అధ్యక్షులు చిరసాని కోటిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏవిఆర్ నాయుడు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి.శంకర కిషోర్, రైతు సంఘం నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ, నగర కార్యదర్శి బి.పి నరసింహ, జగదీష్ ఉన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

బిఎల్ఒలకు శిక్షణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :ఎన్నికల నిర్వహణలో బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా పనిచేయాలని నెల్లూరు సిటీ నియోజకవర్గం (117) ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వై.ఓ. నందన్ తెలిపారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని బి.ఎల్.ఓ లకు నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ.ఈ.ఆర్.ఓ షేక్ షఫీ మాలిక్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ వి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ : డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌పై తీవ్రమైన తప్పుడు ఆరోపణలు, అసభ్యకరమైన పోస్టులు, వీడియోలు పెట్టిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ, నెల్లూరు జిల్లా బలాజీ నగర్ పోలీస్ స్టేషన్ లో జనసేన నేతలుఫిర్యాదు చేశారు. నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్,లాయర్ శ్రీరాం, శేఖర్ రెడ్డి,మేకలప్రసాద్, వై రవికుమార్, దావుద్ మరియు నాయకులు పాల్గొన్నారు.

సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ :పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ తగ్గించడం, ఎన్‌రోల్‌మెంట్ పెంచడం,నాణ్యమైన విద్య అందించడం, ఆరోగ్య వంతమైన విద్యార్థులను తయారు చేయడంలో భాగంగా పాఠశాలల పునఃప్రారంభం నుచంఇ సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం పెడుతున్నట్లు ఎంఇఒ గోవర్ధన్ తెలిపారు. ఆయన సోమవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సన్న బియ్యం మంచి క్వాలిటీతో ఉన్నాయన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి..

ప్రజాశక్తి -సైదాపురం : భవన నిర్మాణ కార్మికుల సంఘం, భారత కార్మిక సమైఖ్య సంఘాల మండల కార్యవర్గ అధ్వర్యంలో సోమవారం ఐఎఫ్ టి యూ, జిల్లా కార్యాలయం నుండి కార్మికులు నినాదాలు చేస్తూ సైదాపురం బస్టాండ్ సెంటర్ లో రాస్తారోకో చేశారు. అనంతరం సైదాపురం రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఐ ఎఫ్ టీ యూ జిల్లా నాయకులు చెంగల్ రావు,డేగ శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక పురపాలకసంఘ కార్యాలయములో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల, డయల్ యువర్ కమీషనరు కార్యక్రమంలో ఏడు ఆర్జీలు వచ్చినట్టు మునిసిపల్ కమీషనరు కె. అనుష తెలిపారు. ఈ కార్యక్రమములో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా పిర్యాదుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా మునిసిపల్ కమీషనరు కె. అనూష పట్టణ ప్రజలను కోరారు.ఏవైనా సమస్యలు ఉంటే 91777002672 నెంబర్‌కు సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు.

పంపు హౌస్ పరిశీలన

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ : ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని విధిగా పరీక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ అధికారులను ఆదేశించారు.పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక సంతపేట బుజ్జమ్మ రేవులోని పంప్ హౌస్ ను తనిఖీ చేశారు. నగరంలోని వివిధ డివిజన్లకు పంప్ హౌస్ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి వ్యవస్థను అడిగి తెలుసుకున్నారు. .

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలం, పోట్లూరు గ్రామ శివారులో కారు చెట్టును ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు ఆదివారం రాత్రి 10.30 నిమిషాలకు కందుకూరు నుంచి కావలికి వెళ్తున్న కియా కారులో గుడ్లూరు మండలం, పరకొండపాడు గ్రామానికి చెందిన తోమాటి లక్ష్మయ్య, డ్రైవర్ అయినా దప్పలంపాడు గ్రామానికి చెందిన చెరుకూరు మాధవ ఉన్నారు. అతివేగంలో కారు చెట్టును ఢీకొట్టింది. ఇద్దరు గాయాపడ్డారు. అందులో తోమాటి లక్ష్మయ్య కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. ఈ సంఘటనపై తూమాటి మహేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుడ్లూరు ఎస్ఐ వై వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-కందుకూరు : ప్రభుత్వ ఐటీఐలలో రెంఎం విడత ప్రవేశాల కోసం దరఖాస్తు గడువు ఈ నెల 20 వ తేదీ వరకు పొడిగించినట్లు కందుకూరు ప్రభుత్వ పారి(శామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ ఎంవి నాగేశ్వరరావు తెలిపారు. అభ్యర్థులు వెబ్ సైట్ ద్వారా ఈనెల20 తేదీ సాయంత్రం 5:00 గం:లోపు ఆన్ లైన్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు :9704018584 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

రహదారులు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మూడో వార్డు ఉప్పు చెరువులో రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఐద్వా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఐద్వా జిల్లా నాయకులు ఎస్కే మున్వర్ సుల్తానా మాట్లాడుతూ ఉప్పు చెరువులో రోడ్లు లేక ప్రజలు అనేక ఇబ్బంది పడుతున్నారన్నారు. గతంలో వర్షాలు పడిన సందర్భంగా మున్సిపల్ అధికారులు కూడా అక్కడ పరిస్థితి ప్రత్యక్షంగా పరిశీలించారన్నారు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వెంటనే రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఐద్వా పట్టణ అధ్యక్షులు ఎం పద్మావతి , మూడో వార్డు ఉప్పు చెరువు మహిళా కమిటీ సభ్యులు సుభాషిణి ఉన్నారు.

రైతులకు యూరియా సరఫరా చేయాలి

ఎపి రైతు, కౌలు రైతు సంఘాలు విజ్ఞప్తి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వ్యాప్తంగా వరిపంట సాగుబడి చేస్తున్న రైతులకు అవసరమైన మేరకు 'యూరియా'ను ప్రభుత్వం అందజేయాలని, జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఎరువుల కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎపి రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ సమస్యపై కలెక్టర్‌ను కలిసిన ఏపి రైతు, కౌలు రైతు సంఘం నాయకులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంగపట్నం రమణయ్యలు మాట్లాడుతూ జిల్లాలో ఐఎబి తీర్మానం ప్రకారం 3 లక్షలా 50 వేల ఎకరాలల్లో రైతాంగం వరి పంట సాగుబడి చేస్తున్నారని ప్రకటించిందన్నారు. 50 వేల టన్నుల యూరియా అవసరం అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నప్పటికీ జిల్లాకు ప్రభుత్వం కేవలం 23 వేల టన్నుల మాత్రమే యూరియా సరఫరా చేసిందన్నారు. యూరియా కొరత కారణంగా ఎరువులు అవసరమైన రైతులు ప్రయివేట్ డీలర్ల వద్ద ఒక బస్తాకు రూ. 100లు అధనంగా చెల్లించాల్సి వస్తుందన్నారు.. ప్రయివేటు డీలర్లు ఇతర కాంప్లెక్స్ ఎరువులు, గుళికలు కొంటేనే యూరియా ఇస్తామని వత్తిడి తీసుకొస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం యూరియా సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ షాన్‌వాజ్, ఏ.వి.ఆర్ నాయుడు, చిరసాని కొటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొనసాగుతున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-నెల్లూరు

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులు రెండవ రోజు కూడా యధా ప్రకారం విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ లో పనిచేసే మంచినీటి సరఫరా విభాగంలోని వాల్ ఆపరేటర్లు పంపింగ్ ఆపరేటర్లు వర్క్ ఇన్స్పెక్టర్లు, పార్కులో పని చేసేవారు, కంప్యూటర్ ఆపరేటర్లు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. వారికి మద్దతుగా పారిశుధ్య కార్మికులు, డ్రైవర్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర విభాగాల కార్మికులు కార్పొరేషన్ వద్ద జరిగిన నిరసన ధర్నా కార్యక్రమంలో భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు రూరల్ కార్యదర్శి కే.పెంచల నరసయ్యలు మాట్లాడారు. కార్పొరేషన్‌లోని ఇంజనీరింగ్ విభాగం కార్మికులు చాలీచాలని వేతనాలతో అనేక రోజుల నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పనిచేస్తున్నారన్నారు. నైపుణ్యం కలిగిన కార్మికులు జీతాలు ఎక్కువ తీసుకోవాల్సింది పోయి అతి తక్కువ వేతనాలు పొందడం విడ్డూరంగా ఉందన్నారు. ధర్నా అనంతరం ప్రజా విజ్ఞప్తుల దినములో ఉన్న నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు కు వినతి పత్రం సమర్పించారు. సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, సిఐటియు రూరల్ నాయకులు మాలకొండయ్య, కోటేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం అశోక్,మట్టిపాటి శ్రీనివాసులు, కొండమ్మ,కిరణ్, రాంబాబు,ముని మోహన్ బాబు,బాలు, కష్ణ పాల్గొన్నారు

నిరసన తెలుపుతున్న కార్మికులు

రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించాం..

అందరి కృషితోనే సాధ్యం -ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్రంలోనే సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం మొదటి స్థానం సాధించిందని, అందరి సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు కృషి ఫలితంగా ఆర్థిక ఇబ్బందులున్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేశామన్నారు. ఏడాది పాలన ఎలా ఉందో తెలుసుకోడానికి గడప గడపకు టిడిపి నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వార నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త తమ విధులు సక్రమంగా నిర్వహించారన్నారు. కష్టం విలువ తెలిసినవాడిని, కార్యకర్తల ఆశలు, ఆకాంక్షలు అన్ని తనకు తెలుసు అన్నారు. రాజకీయాలలో తాను ఎప్పుడూ నిత్య విద్యార్థి నన్నారు. నాయకులు తమకు అంతా తెలుసుననే గర్వం ఉండకూడదని, ప్రజల నుంచి నిత్యం నేర్చుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయిలో రికార్డు సాధించడానికి కారణమైన ప్రతి ఒక్కరినీ పేరు పేరునా ఎంఎల్ఎ అబినందించారు. కార్యక్రమంలో టిడిపి నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో పాటు క్లస్టర్ ఇన్‌ఛార్జులు, కోక్లస్టర్ ఇన్‌ఛార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నన్ను హత్య చేయడానికి విపిఆర్ దంపతులు కుట్ర : ప్రసన్న

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నన్ను నా కుమారుడిని హతమార్చేందుకు జులై ఏడవ తేదీన కుట్ర పన్ని విపిఆర్ దంపతులు 200 మంది రౌడీ మూకలకు సుపారి ఇచ్చి నా ఇంటి పైకి పంపారని కోవూరు మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఘాటు ఆరోపణలు చేశారు. సోమవారం డైకాస్ రోడ్ లోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రసన్న కమార్ రెడ్డి మాట్లాడుతూ కోడూరు కమలాకర్ రెడ్డి ,కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఇంత మల్లారెడ్డి ,జెట్టి రాజగోపాల్ రెడ్డి,చప్పిడి శ్రీనివాసులు రెడ్డి (జనసేన), పెనుబల్లి కృష్ణ చైతన్య, దువ్వూరు కళ్యాణ్ రెడ్డిలు దగ్గరుండి ఈనెల 7వ తేదీన మా ఇంటి పై దాడి చేశారన్నారు. దాడి జరిగిన రెండు గంటలలోనే పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. మా ఫిర్యాదు పై స్పందన లేదన్నారు.

మీ ఆడవాళ్లనూ ఇలాగే మాట్లాడతావా..?

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : ఇదే ప్రసన్న కుమార్ రెడ్డి తల్లి లేదా శ్రీమతి రాజకీయాల్లోకి వచ్చి ఉంటే ఈ పైసలన్న మాట్లాడినట్లు కొంతమంది మాట్లాడి ఉంటే నువ్వు తట్టుకునే వాడివా. అని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ అన్నారు.సోమవారం టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా రాజకీయాల్లోనే కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులే కాకుండా, చిన్న స్థాయి గ్రామ సర్పంచు, వార్డు మెంబరు కూడా రాజకీయాల్లో ఉండే మహిళలను కాదు సగటు మహిళలను కూడా మాట్లాడడానికి ఆలోచన చేసే పరిస్థితి ఉన్నటువంటి ఈ రోజుల్లో ఒక పబ్లిక్ మీటింగ్లో సిగ్గు లేకుండా దాన్ని సమర్ధించుకుంటున్నారన్నారు. అనిల్‌కుమార్ అవసరమైతే డబ్బుల కోసం కాళ్లు కూడా పట్టుకునే రకమన్నారు. రక్తం పంచుకొని పుట్టిన సొంత తమ్ముణ్ణి కూడా అనరాని మాటలను అంటాడన్నారు. ఆరుసార్లు ఎంఎల్ఎ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కడుపున పుట్టిన ఆయన ఒక మహిళ శాసనసభ్యురాలు ప్రశాంతమ్మ దేహి అనేక మార్లు డబ్బులు తీసుకోలేదా అని అన్నారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆనంద్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆయనతోపాటు డిఆర్‌వో హుస్సేన్‌సాహెబ్, డ్వామా పీడీ గంగాభవాని, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి 555 అర్జీలను ప్రజలు అందజేశారు.

ఎస్పి కార్యాలయంలో..'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఆయన పాల్గొన్నారు.

నెల్లూరు కార్పొరేషన్ : ప్రజా సమస్యలకు నిర్దేశించిన సమయంలోపు పరిష్కారాలను అందించాలని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు అర్జీలు స్వీకరించారు.

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి -కందుకూరు : ఇండోసోల్ కంపెనీకి సంబంధించి కరేడు ప్రాంత భూముల సేకరణలో ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తనదని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీలోని టెంకాయ చెట్లపాలెం గ్రామంలో సోమవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడూరు ఆదాము, వాయల అంకయ్య, పామంజి రామదాసు, వాయిల శ్రీను, ఆవుల యానాది, బాలమురళి, పామంజి పోలిశెట్టి, పోలుబోయిన శ్రీను ఉన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనీలో టిడిపి కార్యకర్తలు ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. గుడ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జనిగర్ల నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ చిత్తారి మల్లికార్జున, యూనిట్ ఇంచార్జ్ మేకపోతుల రాఘవులు,గోచిపాతల స్రవంతి, గ్రామ పార్టీ అధ్యక్షులు, అమ్మనబ్రోలు గంగయ్య, మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు, జాజుల కొండయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణ పాల్గొన్నారు.

25న సిపిఐ మహాసభ

ప్రజాశక్తి-కందుకూరు : సిపిఐ కందుకూరు నియోజకవర్గ మహాసభ ఈనెల 25న పట్టణంలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస కళ్యాణ్ మండపం, పామూరు బస్టాండ్ దగ్గర జరుగుతుందని ఆ పార్టీ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య తెలిపారు. సిపిఐ ఆఫీస్ కోటరెడ్డి భవన్ లో నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం నత్త రామారావు అధ్యక్షతన సోమవారం జరిగింది. పోకూరు మాలకొండయ్య మాట్లాడారు.పార్టీ సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, కార్యవర్గ సభ్యులు వై ఆనంద్ మోహన్, ఎస్కే హుస్సేన్, మురళి, ద్రోణాదుల ఆదినారాయణ పాల్గొన్నారు.

స్టడీ అవర్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని పాలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు స్టడీ అవర్‌ను ప్రధానోపాధ్యాయులు కల్లగుంట మోహన్ రావు ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు మోహనరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం హైస్కూలుగా అప్ గ్రేడ్ అయినటువంటి పాలూరు ఈ పాఠశాలలో స్టడీ అవర్ నిర్వహించటం విద్యార్థులకి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు రమణయ్య ,నరసింహారావు ,మల్లికార్జునరావు ,సుబ్బారావు ,కోటేశ్వరరావు ,సుప్రియ, వెంకటరావు, బ్రహ్మయ్య, రాధమ్మ ,సుధాలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు : ఎపిపిఎస్‌సి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్‌సాహెబ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని డిఆర్‌వో ఛాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మూడు నోటిఫికేషన్లకు సంబంధించి నిర్వహిస్తున్న లెక్చరర్ పోస్టుల పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో డిఆర్ఒ సమీక్షించారు. డిఆర్ఒ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు లెక్చరర్ పోస్టుల పరీక్షలకు జిల్లాలో 3 పరీక్ష కేంద్రాలను ఎపిపిఎస్సీ ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ఇల్లు ఆక్రమించారని ఫిర్యాదు

ప్రజాశక్తి-కోవూరు : తన ఇల్లును ఆక్రమించారని గుమ్మళ్లదిబ్బ గ్రామానికి చెందిన వృద్ధురాలు రమణమ్మ కన్నీళ్లతో తన కష్టాలు వెల్లడించారు. తన భర్త, కుమారుడు ఇద్దరూ చనిపోయారని, ప్రస్తుతం ప్రభుత్వ పెన్షన్ మీదే బతుకుతున్నానని, 50 ఏళ్లుగా కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బలో నివాసం ఉంటున్నానని హౌసింగ్ పథకంలో ఇళ్ల స్థలం లభించిందన్నారు. ఆపై నేను, నా భర్త కూలి పనులు చేసి టిడిపి ప్రభుత్వంలో ఒక చిన్న ఇల్లు నిర్మించుకున్నామని రమణమ్మ వేదన వ్యక్తం చేశారు. ఇటీవల అనారోగ్యం కారణంగా క్యాన్సర్ హాస్పిటల్‌కి వెళ్లి వచ్చిన రమణమ్మకు ఊహించని దెబ్బ తగిలింది. "ఇంటికి వచ్చేసరికి నా మంచం, గుడ్డలు బయటకు విసిరేశారు. ఎందుకు ఇలా చేస్తున్నారు అని అడిగితే బట్టు పట్టుకొని లాక్కొని వీధిలోకి నెట్టేశారు," అని కన్నీటితో చెప్పుకొచ్చారు. న్యాయం కోసం నెల రోజులుగా పోలీసులను ఆశ్రయించినా, 'మాట్లాడతాం' అని చెప్పి ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. చివరికి తన ఇల్లు తిరిగి స్వాధీనం చేసి, అక్కడే నివసించే హక్కు కల్పించాలని కోరుతూ, తహశీల్దార్‌కి లిఖిత పూర్వకంగా అర్జీ ఇచ్చారు. "ప్రభుత్వం న్యాయం చేస్తుందనే ఆశతో తహశీల్దార్ సుబ్బయ్యను కలిశానని రమణమ్మ వేదనతో తెలిపారు.

ఒంటరి మహిళకు ఇబ్బందులు

ప్రజాశక్తి-కావలి : అధికారులు, ఎంఎల్ఎ ఒప్పుకున్నా.. ఒంటరి మహిళను ఇల్లు కట్టుకోనివ్వకుండా అడ్డుకుంటున్న అధికార టిడిపి నాయకుడి అహంభావ్య కథనమిది... కావలి రూరల్ మండలం చెన్నాయపాలెం పంచాయతీ పాముగుంట పాలెం గ్రామంలో తుళ్లూరు పద్మ అనే ఒంటరి మహిళకు గత వైసిపి ప్రభుత్వ హయాంలో జగనన్న ఇంటి పేరుతో 9 అంకణాల ఇంటిస్థలం కేటాయించిందన్నారు. ప్రభుత్వం ఆమెకు పట్టాను రిజిస్టర్ కూడా చేసి ఇచ్చింది. ఈలోగా ప్రభుత్వం మారింది. ఈ సందర్భంగా ఆమె నివసిం చేందుకు తనస్థలంలో రేకులషెడ్డు వేసుకునేందుకు ప్రయత్నిస్తుండగా గ్రామంలోని అధికార టిడిపి నాయకుడైన పంతంగి వెంకయ్య, 'ఆ స్థలంలో ఇల్లు వేసుకోవ డానికి లేదు. నీకు వైసిపి ప్రభుత్వం ఇంటి స్థలం ఇస్తే, మా టీడీపీ ప్రభుత్వం దాన్ని రద్దు చేసింది. నీకు స్థలం లేదు. నీదిక్కున్న చోట చెప్పుకో.. అని ఒంటరి మహిళను ఇల్లు వేసుకోనివ్వకుండా అడ్డుకున్నాడు. దాంతో తుళ్లూరు పద్మ తనకు ప్రభుత్వం ఇంటిస్థలం ఇచ్చి, రిజిస్టర్ కూడా చేయించిందని, తహశీల్దార్, ఆర్.డి.ఒ.లకు మొర పెట్టుకుంది. వాళ్ళు పరిశీలించి, స్థలం ఆమెకు చెందినదే అని, స్థలం కొలిచి, హద్దులు చూపించి, ఇల్లు కట్టుకొమ్మని సలహా ఇచ్చారు. పంతంగి వెంకయ్య మళ్ళీ కూడా అడ్డుకున్నాడు. ఎం.ఎల్.ఎ. నిన్ను ఇల్లు కట్టుకొనివ్వ వద్దన్నాడు అని ఒంటరి మహిళను వేధిస్తున్నాడు. దాంతో ఆమె జిల్లా కలెక్టర్ వద్దకు పోయి తన బాధలు చెప్పుకుంది. ఆయన స్పందించి, ఆర్.డి.ఒ. వద్దకు పంపి న్యాయం చెయ్యమన్నాడు. ఆర్.డి.ఒ, తహశీల్దార్లు స్థలం సదరు మహిళకు చెందినదే అని తేల్చారు. అయినా పంతంగి వెంకయ్య రాజ్యాంగేతర శక్తిగా తయారై, నానా ఇబ్బందులు పెడుతున్నాడు. ఒంటరి మహిళ చివరకు కావలి ఎం.ఎల్.ఎ. దగుమాటి వెంకట కృష్ణారెడ్డి దగ్గరకు 4సార్లు వెళ్లి కలిసింది. అయన స్పందించి, నీకు ఎవరూ అడ్డు రారు.. వెళ్లి ఇల్లు కట్టుకో.. అని చెప్పి, పంపించాడు. ఆనందంతో వెళ్లిన మహిళను మళ్ళీ, టిడిపి నాయకుడు అడ్డుకున్నాడు. ఆమె రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయినా పోలీసులు కూడా బాధితురాలికి సహాయం చేయకుండా అధికారపార్టీ నాయకుడికే వత్తాసు పలికారు. కలెక్టర్, ఎంఎల్ఎ, ఆర్.డి.ఒ., తహశీల్దారు, ప్రభుత్వ యంత్రాంగం అంతా బాధితురాలికి సహాయం చేస్తుంటే, రాజ్యాంగేతర శక్తిగా మారి, ఒంటరి మహిళను ఇబ్బంది పెడుతుంటే, ఆమె సోమవారం మళ్లీ ఆర్.డి.ఒ. గ్రీవెన్స్‌లో తనకు న్యాయం చెయ్యమని వినతి అందజేసింది. తన గోడును మీడియా ముందు చెప్పుకొంది. ఇకనైనా ఎం.ఎల్.ఎ. స్పందించి, తాను చెప్పినా, వినకుండా మహిళను బాధిస్తున్న తన అనుచరుడిని మందలించి, బాధితురాలికి సహాయం చేయాల్సిన అవసరం ఎంతైయినా ఉంది. అప్పుడే ఆయన కావలిని కాపు కాసే ప్రజాసేవకుడిగా ప్రజలు గుర్తిస్తారు.

పలుచోట్ల 'సుపరిపాలనలో తొలిఅడుగు'

ప్రజాశక్తి-కలిగిరి : ప్రజలకు నాయకులు, కార్యకర్తలు, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసే ప్రభుత్వ పథకాలు ప్రజలు చెంతకు చేరుతున్నాయా లేదని గమనించుకోవాలని ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కలిగిరి పాతురులో ఆయన సోమవారం పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి అమ్మకు వందనం సబ్సిడీ గ్యాస్ వంటి సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, కార్యదర్శి కాకు మహేష్, చేరెడ్డి సుబ్బారెడ్డి, చీమల తాతయ్య, నిశంకర సురేష్, కొండపల్లి వెంకట్రావు, పూసాల వెంగప నాయుడు, ఊసా సామాల్యాద్రి, కొప్పాల కొండలరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రం అభివృద్ధి టిడిపితోనే సాధ్యపడుతుందని టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ఆత్మకూరు మున్సిపాలిటీలో పలు వార్డుల్లో తెలుగుదేశం నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి నాయకులు కొప్పోలు చిన్నపరెడ్డి, టౌన్ విత్ నాయకులు చిన్న, 9వ అధ్యక్షులు ప్రదీప్, సుమతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : కావలి యడవల్లి గ్రామంలో ఎస్‌టి కాలనీలో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జిల్లా మాజీ తెలుగు యువత అధ్యక్షులు ఏలూరు మాలాద్రి నాయుడు ఆధ్వర్యంలో 179 బూత్ కన్వీనర్ హరిప్రసాద్ 180 బూత్ కన్వీనర్ తోట వెంకట ప్రసాద్ ప్రతి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- జలదంకి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే ఈ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఉదయగిరి నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు, సిబిఆర్ చైర్మన్ కోనూరు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అరుంధతీయవాడలో సోమవారం రాత్రి సుపరిపాలనతోనే తొలి అడుగు కార్యక్రమం పూనూరు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు జ్యోతి వెంకటరావు, ఇనుకొల్లు శివకోటయ్య, నాయకులు ఉడత నరేష్, ముచ్చల మధు రెడ్డి, గంధం ప్రమోదు, మన్మధరావు, కిష్టయ్య, డి.మల్లికార్జున, ఎం.అశోక్, పాజర్ల శివయ్య, పి.నాగరాజు చాపల ప్రసాద్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ పొలాల్లోని జామాయిల్ తరలింపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్లు అగ్రిగోల్డ్ పొలాల్లో చిలకర్ర, జామాయిల్ అక్రమంగా కొడుతున్నారని స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ భూమిలో ధర్మవరం గ్రామంలో గవర్నమెంట్ సిఐడి అటాచ్మెంట్‌లో ఉన్న దాంట్లో అక్రమంగా కర్రను కొట్టి మినగల్లు గ్రామ వాస్తవ్యులు రమణారెడ్డి అమ్ముకుంటున్నాడని, అతని మీద చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా తెలియజేశారు. కార్యక్రమంలో జమ్మవరం టిడిపి నాయకులు, అగ్రిగోల్డ్ ఏజెంట్ నారే శ్రీహరి, అగ్రిగోల్డ్ ఏజెంట్లు ఎన్ చౌడయ్య, ఎస్ వెంకట రామయ్య, మాజీ ప్రెసిడెంట్ ఎఎస్‌పేట డాక్టర్ కాజా మియా, అన్నెం.రమణయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే డెంగీ నివారణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : డెంగీ వ్యాధి నివారణ ప్రజల భాగస్వాముతోనే సాధ్యమవుతుందని మహిమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ పి.అనూష కుమారి, డాక్టర్ టిజె దేవానంద్ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని మహిమలూరు పిహెచ్‌సి ఆధ్వర్యంలో డాక్టర్లు సబ్ యూనిట్ అధికారి ఎస్‌కె.ఖాదర్ భాషాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. షేక్.సైదా హెల్త్ సూపర్‌వైజర్, మహిమలూరు గ్రామ సర్పంచ్, వి.చంద్రశేఖర్, ఎఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాలు పాల్గొన్నారు.

సర్వే నిర్వహణకు అడ్డంకులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : అనుమసముద్రం గ్రామ ఎస్‌సి కాలనీ అరుంధతీయవాడకు సంబంధించిన గరికపాటి లచ్చయ్య, కప్పల శంకరయ్య, కప్పల శంకరయ్య, కప్పల హాజరత్తయ్యకు సంబంధించిన, 874/1లో 6 ఎకరాల 55 సెంట్లు సెంట్లు గల పిత్రార్జితం వారసత్వం వచ్చిన భూమిని సర్వే చేయించుకుంటే దానికి సంబంధించిన హద్దు రాళ్లు ఏర్పరచడానికి, సంబంధిత రెవెన్యూ అధికారులు విఆర్‌ఒ, ఆర్‌ఐ, మండల సర్వేయర్ అజీజ్, సచివాలయ సర్వేయర్ నాయద్, ఎఎస్‌ఐ భాస్కర్ రెడ్డి, కానిస్టేబుళ్లు, అందరి అధికారులు వచ్చి, అక్కడ హద్దురాలు ఏర్పరుస్తుంటే, స్థానికంగా ఆ గ్రామంలో ఉండే కప్పల సుబ్బమ్మ, కప్పల రఘురామయ్య, కప్పల అంకయ్య, వారి ఆడపిల్లలను పంపించి ఆ రాళ్ళు పోలీసుల సమక్షంలోనే మండలాధికారులు వేసిన సర్వే రాళ్లను అప్పుడే తొలగించారు. గతంలో జూన్ 5వ తేదీన భూమికి సంబంధించిన హద్దురాలను తమకు ఏర్పాటు చేయాల్సిందిగా గతంలో ఆర్‌డిఒ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ డేలో వీరు అర్జీ సమర్పించి ఉన్నారు. వెంటనే స్పందించిన ఆర్‌డిఒ పావని హద్దురాలను ఏర్పాటు చేయమని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన గ్రామ నత్తంలో ఉండేవారు అధికారుల ఆదేశాలను, లెక్కచేయకుండా అక్కడికి వచ్చిన అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ సర్వేని సైతం నిలుపుదల చేస్తూ, కాలయాపన చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఇకనైనా ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గుర్తించి సర్వేను నిర్వహించాలని అర్జీదారులు కోరుకుంటున్నారు.

ఇళ్లకు స్మార్ట్ మీటర్ల విధానం ఆపాలి

ప్రజాశక్తి-కావలి

నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకులు

ఇళ్లకు స్మార్ట్ మీటర్లను బిగించే విధానాన్ని మానుకోవాలని పెంచిన కరెంటు ఛార్జీలను తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, కమిషనర్ ఎ.ఇ. పి.వెంకటస్వామికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ స్మార్ట్‌మీటర్లు ఇళ్లకు బిగింపును ఆపాలన్నారు. కూటమి రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.16వేల కోట్ల కరెంటు ఛార్జీలు పెంచి, ప్రజలపై భారాలు మోపిందన్నారు. పెరిగిన కరెంటు ఛార్జీలు ప్రజలు కట్టలేక ఇబ్బందులు పడు తుండడం తో పెరిగిన కరెంటు ఛార్జీలను తగ్గించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతుంటే మళ్లీ స్మార్ట్ మీటర్లు బిగించి, ఎక్కువ కరెంటు ఛార్జీలు ప్రజల నుండి గుంజాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. ప్రజలపై భారాలు వేసే ఆదానికి లాభాలు చేకూరుస్తుందన్నారు. గతంలో కరెంటు ఛార్జీలు పెంపు, స్మార్ట్ మీటర్లు బిగింపును అప్పుడు వ్యతిరేకించిన టిడిపి స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలకొట్టండి అని చెప్పిన నాయకులు ప్రస్తుత ప్రభుత్వం పాతవిధానాలను తీసుకొచ్చి, అమలు చేస్తుందన్నారు. ఇది అన్యాయమని, ప్రజల ఆస్తులను బడా పారిశ్రామికవేత్తలకు ఆదానీ, అంబానీ లాంటి వారికి కట్టబెట్టేందుకు ప్రభుత్వం చూస్తుందన్నారు. ఇది సరైన విధానం కాదని, స్మార్ట్ మీటర్లు ఖరీదు రూ.9 వేల నుండి రూ.17వేల వరకు ఉంటుంద న్నారు. ఈ డబ్బులను ప్రతినెల ఇన్‌స్టాల్ మెంట్ పద్ధతిలో 93 నెలలు కట్టించుకుంటా రని, ఇది ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కరెంటు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించే పద్ధతి విరమించు కోవాలని, ప్రజలపై భారాలు మోపే ఆలోచన ప్రస్తుత ప్రభుత్వంమానుకోవాలని, ప్రజలపై భారాలు మోపాలని ప్రభుత్వం చూస్తే ప్రజా పోరాటాలు జరుగుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, బి.కిష్టయ్య, ఎం.వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు ఎస్కే.అమీర్ భాషా, పి.తిరుపాలు, మస్తాన్ తదితరులున్నారు.

రాచమల్లు రమేష్‌ను ఖాళీ చేయించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల పంచాయతీ మట్టెంపాడు గ్రామంలో 20 ఎకరాలను అన్యాక్రాంతం చేస్తున్న రాచమల్లు రమేష్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ నెల్లూరు రూరల్ తహశీల్దార్‌కు సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్ మాట్లాడుతూ ఎలాంటి హక్కులు లేకపోయినా రాచమల్లు రమేష్ /తండ్రి వరదయ్య 145 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ ఎవరిని లెక్కచేయకుండా గ్రామానికి పోయే బాటతో సహా 20 ఎకరాలను ఆక్రమించి గుంటలు తీసి టెంకాయ మొక్కలు నాటుతున్నాడని అక్కడే గెస్ట్ హౌస్‌ను నిర్మించి వాటర్ ట్యాంకును ఏర్పాటు చేశాడని, దానిపై నెల్లూరు రూరల్ తహశీల్దాకు రెవెన్యూ అధికారులకు తెలియజేసినప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఎవరి అండతో ఈ పనులు పనులు కొనసాగించడం జరుగుతుందని అర్థం కావడం లేదన్నారు. దానిపై రూరల్ తహశీల్దారును అడగగా ఆయిని బైండోవర్ చేసుకోమని చెబుతున్నారని, కానీ రాచమల్లు రమేష్ మాత్రం తన పనిని యథావిధిగా కొనసాగిస్తున్నాడ న్నారు. కాబట్టి వెంటనే అతనిపై చర్యలు తీసుకొని మొక్కలు నాటడాన్ని ఆపించాలని తహశీల్దారును డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీపతి వెంకయ్య, శ్రీపతి దయాకర్, మళ్లే. సింహగిరి, దారా శివయ్య, గ్రామస్తులు ఎన్వి రమణయ్య, పెంచలయ్య, పి దయాకర్, దువ్వూరు పెంచలయ్య, దువ్వూరు మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు సమస్యను వివరిస్తున్న సిపిఎం నాయకులు

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనం జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆత్మకూరు పట్టణ ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో 18వ తేదీన జరిగే జిల్లా ప్లీనం జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు టి.విక్రమ్ మాట్లాడుతూ 18వ తారీఖున నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరగబోయే ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనంను జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ ప్లీనం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి, నూతన విద్యా సంవత్సరంలో ఎస్ఎఫ్ఐ చేపట్టబోయే నూతన విద్యారంగ సమస్యలపై కార్యక్రమాలకు వేదిక కానుందని వారు తెలిపారు. అలాగే 18వ తేదీన ఉదయం 10 గంటలకు ముత్తుకూరు గేటు సెంటర్ వద్ద నుంచి భారీ ర్యాలీ విద్యార్థులతో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కావున జిల్లా విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనంను జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల విలీనాన్ని ఆపాలి..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలం లోని సన్నువారి పల్లి ప్రాథమిక పాఠశాలను ఇర్లపాడు మోడల్ ప్రైమరీ స్కూల్‌లో విలీనం చేయడాన్ని గ్రామస్థులు వ్యతిరేకించారు. పిల్లలతో కలసి పాఠశాల కమిటీ చైర్మన్, తల్లిదండ్రులు సోమవారం ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అనిల్ కుమార్ యాదవ్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎన్నోయేళ్ళ నుండి గ్రామంలో ఉన్న పాఠశాలను పక్క గ్రామంలో ఉన్న పాఠశాలలో విలీనం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రాథమిక పాఠశాలల విలీనం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది చిన్నారులు చదువుకు దూరం అవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో చదువుతున్న 3, 4, 5 తరగతులను తరలించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రతిరోజు పిల్లలను కిలో మీటర్ దూరంలో ఉన్న పాఠశాలలో వదలి మళ్లీ తీసుకురావడం కుదరదన్నారు. ఉదయాన్నే వ్యవసాయ కూలి పనులకు వెళ్లే వాళ్ళు కనుక ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. కూలికి వెళితే గానీ పూట జరగని తమకు ప్రతి రోజు పిల్లలను వదలి తీసుకురావాలంటే కష్టంగా ఉంటుందని, పిల్లలను ఒంటరిగా పంపితే రహదారి వెంట ఏ క్షణం ఏం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే రోజున తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లినా ఉపాధ్యాయులు రాకుండా తల్లిదండ్రులను అవమాన పరచారన్నారు. తమ పాఠశాలను పక్క పాఠశాలలో విలీనం చేయాడాన్ని నిలిపివేయాలని కోరారు.

తహశీల్దారు కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-వింజమూరు

సమస్యలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

వింజమూరు తహశీల్దార్ కార్యాలయాన్ని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలోని అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. చెత్తాచెదారం దుమ్ము, ధూళి, బూజు, ఉండడాన్ని చూసి, అసహనం వ్యక్తం చేస్తూ, పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రికార్డులను క్రమ పద్ధతిలో, పద్ధతి ప్రకారం ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం సోమవారం జరుగుతున్న గ్రీవెన్స్ డేలో పాల్గొన్న ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా వింజమూరు మండల నాయకులు కార్యకర్తలు కొన్ని సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేయాలని, అది మీ ద్వారా కానప్పుడు జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమస్య ఎక్కడో ఒకచోట పరిష్కారం అయ్యేలాగా చూడాలన్నారు. రెవెన్యూ అధికారులు గతంలో చేసిన తప్పిదాలను సరి చేయాల్సిన బాధ్యత నీపైన కూడా ఉందన్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్లు, క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు, త్వరితగతిన జారీ చేయాలన్నారు. పేదవారిని కూడా కార్యాలయం చుట్టూ తిప్పడం పద్ధతి కాదని హెచ్చరించారు. 15 రోజుల వ్యవధి లోపల ఇచ్చిన సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ హమీద్, ఎంపిడిఒ శ్రీనివాసులు రెడ్డి, సిడిపిఒ పద్మజాకుమారి, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు జూపల్లి రాజారావు, కోడూరు నాగిరెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, తిరుపతి ఆచారి, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, చల్లా శ్రీనివాసుల యాదవ్, వసంత రావు, పాములపాటి మాల్యాద్రి, ఎస్.కె మహమ్మద్ భాషా, సర్వేయర్, విఆర్‌ఒలు, కార్యాలయ సిబ్బంది, తదితరులున్నారు.

ఆర్‌డిఒతో మాట్లాడుతున్న నాయకులు

ఆర్‌డిఒకు ఎపి రైతుసంఘం వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు చెరువు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా భారీ గుంతలు తవ్వుతూ అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు చేపట్టాలని ఎపి రైతుసంఘం తరఫున సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా గ్రామ రైతులు ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావనిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లక్కు కృష్ణప్రసాద్, కౌలు రైతుల సంఘం నేత లక్ష్మీపతి, గంధం నాగరాజు, ఆర్ వెంకటేశ్వర్లు, పాపిశెట్టి కృష్ణమోహన్, హజరత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మీడియేషన్‌పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-కావలి

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కావలి పట్టణం లోని న్యాయ స్థానాల నుండి స్థానిక ఉదయగిరి రోడ్ బ్రిడ్జి సెంటర్ వరకు "మీడియేషన్.. మధ్యవర్తిత్వంపై న్యాయమూర్తులు, న్యాయవాదుల ఆధ్వర్యంలో అవవగాహన ర్యాలీ" నిర్వహించారు. ఈ ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి ఎ.గీతా వాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్, అడిషనల్ జుడిషియల్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమ్ సిన్హా, స్పెషల్ మేజిస్ట్రేట్ పి.పరసురాం, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.చక్రపాణి, కార్యదర్శి యన్.రుషికుమార్, మీడియేషన్ ట్రైనర్స్ ఐ.సాయి ప్రసాద్, జయలక్ష్మి, న్యాయవాదులు మాల్యాద్రి, కెనడి, మల్లిఖార్జున, వెంకటేశ్వర్లు, అరుణ్, రాజేంద్ర ప్రసాద్, మనోరమ, శ్రీదేవి, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి - ఉదయగిరి

దళితవాడ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన అభ్యసన సామాగ్రితో విద్యార్థులకు బోధన చేయాలన్నారు. సకాలంలో సిలబస్ ను పూర్తి చేయించి అలాగే విద్యార్థుల హాజరుశాతం పెరిగే విధంగా చూడాలని సూచించారు. రుచికరంగా ప్రతిరోజు విద్యార్థులకు భోజనం అందించాలని భోజన నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. హెచ్ఎం షబ్బీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు సర్పంచ్ వినతి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల కేంద్రమైన వరికుంటపాడులో ఉన్న సమస్యలపై సోమవారం కందుకూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రీ పూజను కలిసి వినతి పత్రాన్ని సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్ అందజేశారు. గ్రంథాలయం సమీపంలో ఉన్నటువంటి ఓ ఇంటికి ఇంటిపైన కరెంటు తీగలు ఉండడంతో ఏదైనా ప్రమాదం ఉండే అవకాశం ఉంది. ఎటువంటి ప్రమాదం జరగకముందే మరొకచోట విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని అలాగే ప్రస్తుతం ఉన్న బిసి బాలుర వసతి గృహం శిథిలావస్థతో చేరుకోవడంతో ఆ స్థానంలో నూతన భవనాన్ని నిర్మించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వసతి గృహాన్ని నడిపించేలా చర్యలు తీసుకోవాలని ఆమెను ఆయన కోరారు.

'ఉపాధి' పనులు కల్పించాలని ఆందోళన

ప్రజాశక్తి - ఉదయగిరి

మండల పరిధి లోని కుర్రపల్లి బిసి కాలనీ వాసులకు మూడు నెలల నుంచి ఉపాధి పనులు కల్పించడం లేదని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఎంపిడిఒ వినతిపత్రం అందజేసి గ్రామస్తులు మాట్లాడుతూ పలుమార్లు తమకు పని కల్పించాలని అడిగినా అధికారులు పొంతలు లేని సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వంద రోజులు గడువు ముగియకముందే గత మూడు నెలలుగా ఎదురుచూస్తున్న మా కాలనీ వాసులకు ఉపాధి పనులు కల్పించాలని కోరారు.

లబ్ధిదారులకు భూ పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలోని భీమ వరప్పాడు పంచాయతీలో ఉన్న సర్వే నెంబర్ 151 ఎద్దుల బీడు పొలాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయాలని భీమవరప్పాడు మాజీ సర్పంచ్ చాగంటి కృష్ణ ఈ మేరకు తహశీల్దార్ కోటేశ్వరరావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. సర్వేనెంబర్ 151లో 86 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన అన్ని కుటుంబాలకు పట్టాలు ఉన్నందున ప్రతిఒక్కరికీ సంబంధించి హద్దులు చూపిస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని అన్యాక్రాంతం కాకుండా వాళ్ళు స్వాధీనం చేసుకుంటారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మందపల్లి మాధవరావు పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-మర్రిపాడు

ఎపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చేపట్టారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎం.సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఎపిటిఎఫ్ ముందుండి పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ బాధ్యులు బి.వెంకటేశ్వరరాజు, ఎం.శ్రీనివాసులు రెడ్డి, కె పెంచలయ్య, ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్కె కరీంమొహిద్దిన్, నాగరాజు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం

ప్రజాశక్తి - ఉదయగిరి

మండల పరిధిలోని జి.అయ్యవారిపల్లి మండల ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం 2025-26 విద్యా సంవత్సరానికి గానూ పాఠశాలలో చదువుతున్న 1 నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు స్టేషనరీ డ్రాయింగ్ పుస్తకాలు జామెంట్రీ బాక్సులు పెన్నులు పెన్సిళ్లు విద్యాసామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇలా పాఠశాల అభివృద్ధికి సహకరించి విద్యార్థులను ప్రోత్సహించడం సంతోషదాయకమన్నారు. ఇలాగే మరింతగా పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల కాక గ్రామ ప్రాంతవాసులు కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్.బాబు, యం.ఫణి రాజు, పాఠశాల చైర్మన్ రమణమ్మ పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపిడిఒగా భువనేశ్వరి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు డిప్యూటీ ఎంపిడిఒగా పి.భువనేశ్వరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న భువనేశ్వరికి పదోన్నతి కల్పించి ఆత్మకూరు డిప్యూటీ ఎంపిడిఒగా నియమితులయ్యారు. దాంతో సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఎంపిడిఒ కార్యాలయ పరిధిలో ప్రజాసమస్యల పరిష్కారానికి సిబ్బంది సమిష్టి సహకారంతో పనిచేస్తామని తెలిపారు.

నేడు కలెక్టరేట్ ఎదుట పెన్షనర్స్ ధర్నా..

ప్రజాశక్తి-కావలి

ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, అమరావతి-గుంటూరు వారి ఆదేశానుసారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ వారి కార్యాలయాల ఎదుట మంగళవారం ఉదయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుంది. కేంద్ర ప్రభుత్వ, మరియు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అపరిష్కృత సమస్యలపై ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతున్నది. కావున జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ఎదుట జిల్లా సంఘం ఆధ్వర్యంలో జరగనున్న ధర్నాలో సభ్యులు విరివిగా పాల్గొని ధర్నా జయప్రదం చేయవలసిందిగా రాష్ట్రసంఘం ఉపాధ్యక్షులు ఆకుల రమణయ్య ప్రకటనలో పిలుపునిచ్చారు.

ప్రకృతి వ్యవసాయంలో కూరగాయల సాగు

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక స్త్రీ భవన్‌లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను యూనిట్ ఇన్‌ఛార్జ్ బాలకిషోర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ ఎపిఒ వెంకటనారాయణ, ఎపిఎం బుజ్జమ్మ, ఎంఇఒ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌ఛార్జ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. పురుగు మందులు, రసాయన ఎరువులు వాడకుండా సహజ పద్ధతిలో పండిస్తారన్నారు. దాని వల్ల కూరగాయలు రుచిగా ఉండడంతో పాటు పోషకాలు అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖాదర్‌పూర్, బ్రాహ్మణపల్లి ఐసిఆర్‌పిలు నవ్య, వెంకట సుధ, వెలుగు వివిఎలు సుమతి, సిసిలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు

ప్రజాశక్తి-సీతారాంపురం

మండలంలోని అగ్రికల్చర్ ఆఫీసులో పక్క భాగాన ఉన్న వ్యవసాయ ఉత్పత్తుల రసాయన మందులతో కాకుండా కేవలం సహజ సిద్ధమైన నీమాస్త్రం, వేప కషాయం, పుల్లటి మజ్జిగ, ఆవు మూత్రం, మొదలగు వాటితో పిచ్చికారి చేసిన పంటలు, గోంగూర, మునక్కాయలు, కూరగాయల పంటలు పండించిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తహశీల్దారు కెవి కృష్ణారెడ్డితో ఒక స్టాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిఎంఎం టి.సురేష్ రెడ్డి, ఎఫ్ఎస్‌బి బాల్ రెడ్డి, మల్లిబాబు, ఐసిఆర్‌పి ఎస్.నాగలక్ష్మి, లక్ష్మీ ప్రశాంతి, శ్రీదేవి, సరోజ, దేవసహాయం, సుల్తాన్ బేగం పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-కలిగిరి : నాగిరెడ్డి పాలెం గ్రామ పొలాల్లో కొత్త పెట్రోల్ బంక్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం సోమవారం లభ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఉదయం పొలాలకు వెళ్లిన ఓ రైతు పొలం పక్కన మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి వయసు సుమారు 35 సంవత్సరాలు ఉండవచ్చని ప్రాథమిక అంచనా. మృతుడికి కుడి చేతి లోపక్క తెలుగులో సత్యవతి, బయట వైపు ఇంగ్లీషులో అని మధ్యలో సింహం బొమ్మ ఉన్నది. కలిగిరి ఎస్ఐ ఉమాశంకర్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

అనధికార లేఅవుట్లపై ఉక్కుపాదం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఉన్న సుమారు పది ప్రాంతాలలో సుమారు 13 ఆనధికార లేవుట్లపై మున్సిపల్ అధికారులు ఉక్కుపాదం మోపారు. నోటీసులు అందజేసి చాలా రోజులైనప్పటికీ వారు ఎటువంటి ధృవీకరణ పత్రాలు సమర్పించక పోవడంతో మున్సిపల్ అధికారులు, అనధికార లేఅవుట్‌లపై చర్యలు మొదలుపెట్టారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లేవట్లు వేసి ప్లాట్ అమ్ముకొని లక్షల రూపాయలు యజమానులు గడిస్తున్నారు. అయితే అధికారికంగా లేవట్లు వేసిన యజమానులకు ఎలాంటి అప్రూవల్ లేకపోవడంతో మున్సిపాలిటీ అధికారులు కన్నెర్ర చేశారు. సోమవారం ఉదయం నుంచి నేషనల్ హైవే ఆనుకొని ఉన్న లేఅవుట్లలో జెసిబిలతో ప్లాట్‌లకు వేసి ఉన్న హద్దురాళ్ళు తొలగించడం డ్రైన్స్ ధ్వంసం చేయడం రోడ్లు బ్లాక్ చేయడం పనులు నిర్వహిస్తున్నారు. కొందరు లేఅవుట్‌లో యజమానులు అధికారులతో గొడవలకు దిగారు.

వరుసగా యూరియా సరఫరా

ప్రజాశక్తి కోవూరు

జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి, ఇతర పంటలు సుమారుగా 1,50,000 హెక్టార్లలో సాగు జరుగుతున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి తెలిపారు. యూరియా దిగుమతి పాయింట్ వద్ద సోమవారం ఆమె యూరియా దిగు మతి చేస్తున్న విధానాన్ని పరిశీలిం చారు. అనంతరం ఆమె మాట్లాడారు. పంటలకు అవసరమైన ఎరువుల ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేసి, ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేస్తున్నట్టు తెలిపారు. పడుగు పాడు రైల్వే రేక్ పాయింట్ వద్ద యూరి యా సరఫరా పనులను సహాయ వ్యవ సాయ సంచాలకులు అనిత పరిశీలించారు.

దోమల నివారణకు సహకరించాలి

ప్రజాశక్తి - ఉదయగిరి

దోమల నివారణ చర్యలకు ప్రతిఒక్కరూ సహకరించాలని గండిపాలెం పిహెచ్‌సి వైద్యురాలు ఎం.శివకల్పన మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ గాజుల నౌషద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు సోమవారం స్థానిక ఆనకట్ట ట్యాంక్ బండ్‌లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమ వృద్ధి చెందకుండా ముందస్తుగా వాటి నివారణకు గుంబూషియా చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో హెచ్‌హి వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఎస్ చెన్నయ్య, ఎంపిహెచ్ఎ ఎ.శీను, నారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ బ్రోచర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపడానికి గణేష్ ఉత్సవ కమిటీ మానస సెంటర్ వారు నిర్ణయించారు. బ్రోచరును ఎంఎల్ఎ కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మాజీ ఎఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore.
O.S.No. 539 / 2024
State Bank of India, RASMEC, Vedayapalem, Nellore, represented by its **Chief Manager** - Plaintiff
Vs
1. Kumari. Sana Venkata Bhavana and another - Defendant
Notice
To,
D1. Kumari Sana Venkata Bhavana,
D/o Mr.S.Srinivasula Reddy,
D2. Mr.S. Srinivasula Reddy,
S/o **S.Ramee Reddy,**
D1 and D2 are residing at
Door No.27/2/121, Balaji Nagar,
Ramalaya Street, Nellore City,
SPSR Nellore District-524002.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే17-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పమిడి ఝాన్సీ, బి.కాం., ఎం.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the III Addl. Junior Civil Judge : Nellore.
O.S.No. 84 / 2022
M/s. State Bank of India, Main Branch, Achari Street, Nellore, represented by its **Chief Manager** - Plaintiff
Vs
Turaka Prasanna Kumar - Defendant
Notice to Defendant
Turaka Prasanna Kumar,
Son of **Bhakthavatsalam,** working as Work Shop Superintendent / Senior Lecturer, in Government Polytechnic For Women, Dargamitta, Nellore and residing at Flat No.401, Venkata Elite Apartment, Kranti Nagar, Dargamitta, Post Office, Nellore City, SPSR Nellore District.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే31-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పమిడి ఝాన్సీ, బి.కాం., ఎం.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE, PRAKASAM DISTRICT
ARBITRATION/CHIT FUND/CLAIM PETITION /ARC No. 81 / 2024
M/s. Shriram chits (India) Pvt Ltd., formerly known as Shriram Chits Pvt Ltd, Markapur, Branch, Rep by its Manager (Legal) cum GPA Holder. ... DISPUTANT
VERSUS
1. Sanikommu Lakshmi
& 3 others - OPPONENTS
Notice
To,
Opp-3. **Sarvepalli Praveen Kumar,**
S/o. **Nanda Gopal,** aged about 50 years,
W/as. Junior Asst. ID No.14199190.
O/o. Government Polytechnic College for women, SPSR Nellore Dist, 524003.
- Opponents
Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs.2,03,651/-(Rupees Two lakh three thousand six hundred and fifty one only)** against you, you are hereby Summoned/ Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the **29th Day of July 2025** at O/o Dist-Registrar, Ongole, **10:30 A.M.** in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE, PRAKASAM DIST.

కోవూరు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P.No. 6 / 2021
O.S.No. 81 / 2011
దబ్బు పద్మసేన, వగైరా - D.H.Rs
Vs
కురిచేటి వెంకట సుశీలమ్మ,
వగైరా - J.D.Rs
నోటీసు
To,
JDR-3. **కురిచేటి వెంకట సుధీర్,**
తండ్రి లేట్ వెంకట రత్నం,
నవాబుపేట, నెల్లూరు సిటీ.
JDR-4. **కురిచేటి రజిని,**
తండ్రి లేట్ వెంకట రత్నం,
వెంగళరెడ్డి నగర్, నెల్లూరు సిటీ. అను వారికి
D.H.R లు పై నెంబర్న మీ మీద విక్రయ పత్రము రిజిస్టరు చేయమని కోరి అమలుదరఖాస్తు పెట్టి యున్నందున మీకు నోటీసు నిమిత్తం వాయిదా **తే18-08-2025** దిన వేసియున్నది. ఆదినం **పగలు 10.30 గంటలకు** మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మిమ్ములను ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.
పి.వెంకటేశ్వర్లు
D.H.R తరపు వకీలు, కోవూరు.